క్లుప్తంగా

మున్సిపల్ సిబ్బంది సేవలు అమోఘం

కొడంగల్: సిబ్బంది సేవలు అమోఘమని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో వాటర్ సప్లై సిబ్బంది నర్సింలు, బుక్క విజయ్‌కుమార్, మాఫీ వెంకటయ్య, అశోక్, డేగ్యా నాయక్‌లను సన్మానించారు. శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా విధులు నిర్వహించారని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, కమిషనర్ బలరామ్, మున్సిపల్ సిబ్బంది క్రాంతి, భరత్, కౌన్సిలర్లు బీఎమ్ రమేష్, వెంకట్‌రెడ్డి, కో ఆప్షన్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సు రద్దు

బంట్వారం: ఫర్టిలైజర్ దుకాణ దారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలని, నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులను రద్దు చేయడానికి వెనకాడబోమని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సందీప్ ఆదేశించారు. ఆదివారం కోట్‌పల్లి మండల కేంద్రంలోని పలు పెస్టిసైడ్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. డీలర్లు తప్పనిసరిగా స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన అనంతరం వారికి డీలర్ సంతకంతో కూడిన రసీదు ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, లేకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దని ఈ సందర్భంగా రైతులకు ఏఈఓ సూచించారు.

బస్సును యథావిధిగా నడపాలి

బంట్వారం: బస్సును ఇంతకు ముందులాగే నడపించాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బట్వారం ప్రయాణ ప్రాంగణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ డిపో బస్సు చాలా కాలంగా రొంపల్లి, బంట్వారం మీదుగా రోజుకు రెండు ట్రిప్పులు జహీరాబాద్ వెళ్లేదని, కొంత కాలంగా సంస్థ అధికారులు సక్రమంగా ఆ బస్సును తిప్పడం లేదని ఆరోపించారు. సమస్యను పలుసార్లు తాండూరు డీఎం దృష్టికి తీసుకెళ్లామని, అయినా పట్టించుకోవడం లేదన్నారు. గతంలో రోజుకు రెండు ట్రిప్పులు జహీరాబాద్‌కు బస్సును నడిపించేవారని, ప్రస్తుతం రెండు, మూడు రోజులే తిప్పుతున్నారని పేర్కొన్నారు. దీంతో జహీరాబాద్‌కు వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా డీఎం స్పందించి మునుపటి లాగే బస్సును నడిపించాలని కోరారు. లేని యెడలా.. తాండూరు ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు.

శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు


విశేష అలంకరణలో స్వామివారు

కొడంగల్: పేదల తిరుపతిగా పేరుగాంచిన పద్మావతీ సమేత శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు స్వామివారి మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు.

దైవభక్తిని అలవర్చుకోండి


ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే టీఆర్ఆర్

దోమ: ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధి శివారెడ్డిపల్లిలో మైసమ్మతల్లిని టీఆర్ఆర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆధ్యాత్మికను అలవర్చుకుంటూ, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.

‘అవతరణ’ ఉత్సాహం

బొంరాస్‌పేట: రాష్ట్ర అవతరణ ఉత్సాహం ఉగ్రాతలూగింది. ఆదివారం రోజంతా యువత ఆటపాటలతో సంబురాలు చేసుకున్నారు. మండల పరిధి నాగిరెడ్డిపల్లి, తుంకిమెట్ల, బురిత్రదండా, బురాన్‌పూర్, మెట్లకుంట, చిల్మల్‌మైలారం, రేగడిమైలారం తదితర గ్రామాలు, గిరిజన తండాల్లో తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా క్రికెట్, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించుకున్నారు. దాతలు టోర్నీ నిర్వహణకు ముందుకు వచ్చారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.


అనంతగిరి: వికారాబాద్ కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి


అనంతగిరి: కలెక్టరేట్‌లో చిన్నారులకు జ్ఞాపికలు అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి


మోమిన్‌పేట: మండల పరిషత్ కార్యాలయంలో.. ఎంపీపీ వసంత తదితరులు


పెద్దేముల్: బీసీ వసతి గృహంలో.. జెడ్పీటీసీ ధారాసింగ్

అంబరాన్నంటిన పదేళ్ల సంబురం

జిల్లాలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ పార్టీల కార్యాలయాలతో పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఈ సందర్భంగా రాష్ట్ర గీతమైన.. ‘జయ జయహే తెలంగాణ.. జననీ జయ కేతనం’ అంటూ ముక్కోటి గొంతుకలు ఒక్కటై.. ఆలపించడంతో పరిసర ప్రాంతాల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. అనంతరం తెలంగాణ పోరాట యోధుల త్యాగాలను గుర్తుకు చేసుకుంటూ.. అమరులారా వందనం అంటూ ఘనంగా నివాళులర్పించారు. జై తెలంగాణ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.

– సాక్షి, నెట్‌వర్క్


అనంతగిరి: ఎస్పీ కార్యాలయంపై.. ఎస్పీ కోటిరెడ్డి తదితరులు


పరిగి: క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తదితరులు


అనంతగిరి: గ్రంథాలయం ఎదుట.. అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు


నవాబుపేట: ఎంపీడీఓ కార్యాలయంలో..


బొంరాస్‌పేట: కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద..


దుద్యాల్: ఈర్లపల్లిలో.. జీపీ కార్యదర్శి ప్రభాకర్


కుల్కచర్ల: ఎంపీడీఓ కార్యాలయంలో..


అనంతగిరి: వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట.. చైర్‌పర్సన్ మంజుల


ధారూరు: రెవెన్యూ కార్యాలయంలో.. తహసీల్దార్ సాజిదాబేగం


కొడంగల్: సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో..


యాలాల: పోలీస్‌స్టేషన్‌లో..


మర్పల్లి: తహసీల్ కార్యాలయ ఆవరణలో.. తహసీల్దార్ గణేశ్ తదితరులు


దోమ: తహసీల్ కార్యాలయంలో.. తహసీల్దార్ పురుషోత్తం తదితరులు


బంట్వారం: సహకార సంఘంలో..


కొడంగల్: మున్సిపల్ కార్యాలయంలో..


పరిగి: మండల పరిషత్ కార్యాలయంలో.. జెడ్పీటీసీ హరిప్రియ రెడ్డి తదితరులు


తాండూరు రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో.. ఎంపీపీ అనితాగౌడ్ తదితరులు


తాండూరు టౌన్‌లో.. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కమిషనర్, సిబ్బంది తదితరులు


మోమిన్‌పేట: తహసీల్ కార్యాలయంలో.. తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి తదితరులు

అభివృద్ధి పనులు పూర్తి చేయండి

ఎంఈఓ చంద్రప్ప


పనులను పరిశీలిస్తున్న ఎంఈఓ చంద్రప్ప తదితరులు

బంట్వారం: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంఈఓ చంద్రప్ప అన్నారు. ఆదివారం ఆయన కోట్‌పల్లి మండలం జిన్నారం ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించి మాట్లాడారు. గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, పాఠశాల హెచ్‌ఎం పర్యవేక్షణలో రూ.4లక్షలతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడమే ఆదర్శ పాఠశాలల ముఖ్య ఉద్దేశమని, పాఠశాలల ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యను మరింతగా పెంచాలని, ఇందుకు గ్రామస్తుల సహకారం తప్పనిసరన్నారు. ఎంపీటీసీ బందెయ్య, హెచ్‌ఎం జ్యోతి, సీఆర్పీ నర్సింలు, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సునీత, అంగన్‌వాడీ టీచర్ రాచమ్మ, గ్రామస్తులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా పుస్తకాలు

కొడంగల్: మండల పరిధి ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయడానికి తమ కార్యాలయంలో పాఠ్య పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని ఎంఈఓ రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడారు. విద్యార్థులకు సరిపడా పుస్తకాలు వచ్చాయని, వారి సంఖ్య మరింత పెరిగితే.. మరిన్ని తెప్పిస్తామని చెప్పారు. ఆదివారం నుంచి బుక్స్ పంపిణీ చేయనున్నట్లు విద్యాధికారి వెల్లడించారు.


ఎంఈఓ కార్యాలయంలో పాఠ్యపుస్తకాలు

రంగనాథస్వామి కల్యాణం

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రంగధాముల గ్రామంలో రంగనాయకస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వేదపండితులు రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరు వెంకటేశ్‌గుప్తా పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారందరినీ వేద పండితులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ భక్తిభావాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈఓ శివకుమార్, సంగమేశ్వర్, అంబటి రాజు, రుషిదేవేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాజగోపాలచారి, దర్శన్, తుపాకుల రవికుమార్, ఆనంద్, ఆలయ ధర్మకర్తలు పురుషోత్తమ చారి, కేశవాచార్యులు, రాజగోపాల్ ఉన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

షాబాద్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చేవెళ్ల స్వామి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధి చందనవెల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిరంపల్లి శ్రీధర్‌రావు, సుధీర్‌మోహన్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి సీసీ కెమెరా, మానిటర్‌లను అందజేశారు. వారిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. దాతల సహకారంతో గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. సీసీల వలన పల్లెల్లోకి కొత్తగా ఎవరు వచ్చినా తెలిసిపోతుందని, దొంగతనాలు జరిగినా.. దుండగులను పట్టుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. నాయకులు రామస్వామి, రాంచందర్‌రావు, రాఘవాచారి, యాదయ్య, గోపాల్, కిష్టయ్య ఉన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం


కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

దోమ: ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని ఎంపీపీ అనసూయ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కరాటే క్యాంపును ఆమె సందర్శించారు. అనంతరం మాట్లాడారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఆత్మరక్షణకు కరాటే అవసరమని, తల్లితండ్రులు పిల్లలను ప్రోత్సహించి శిక్షణ ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్ బాబు, ఎంపీఓ సోమలింగం, ఏపీఓ దస్తయ్య, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కేశవులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచితంగా సైకిళ్ల పంపిణీ


సైకిళ్లతో చిన్నారులు

అనంతగిరి: వికారాబాద్‌లో జమాతే ఇస్లామి హింద్, ఎస్ఐఓ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ ఇస్లామిక్ క్యాంప్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురు విద్యార్థులకు ఆదివారం ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి అజహరుద్దీన్, పట్టణ ప్రముఖులు ఎండీ హఫీజ్, తస్వర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు టౌన్: విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ఎస్ డ్యాన్స్ అండ్ ఫిట్‌నెస్ స్టూడియో ఆధ్వర్యంలో తులసి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నృత్య పోటీల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీవితంలో చదువుతో పాటు క్రీడలు ముఖ్యమేనని చెప్పారు. చిన్నారుల్లో దాగున్న సృజనాత్మకతను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, కరాటే, చిత్రలేఖనం, సాంగ్స్, డ్యాన్స్ వంటి పలు రంగాల్లో నిష్ణాతులు కావాలని చెప్పారు. అనంతరం విద్యార్థుల కోసం వేసవిలో ప్రత్యేక నృత్య తరగతులు చేపట్టడంతో పాటు పోటీలు నిర్వహించిన అకాడమి మాస్టర్ రమేష్‌ను ఎమ్మెల్యే అభినందించారు. పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. నాయకులు ధారాసింగ్, పట్లోళ్ల నర్సింలు, నీరజ, బాల్‌రెడ్డి, ప్రభాకర్ గౌడ్, రామకృష్ణ, వేణుగోపాల్, మల్లప్ప పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బీఎమ్మార్

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్

షాబాద్: అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచిందని తెలిపారు. మిగతా పథకాలన్నీ త్వరలో అందరికీ అందుతాయని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపు రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి, ప్రభుత్వ రంగ సంస్థలను విస్తరించి, ఉద్యోగ అవకాశాలు కల్పించి, పేదలను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టేనని గుర్తు చేశారు. టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వైభవంగా మల్లన్న బోనాలు


ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు, నాయకులు

చేవెళ్ల: మండలంలోని ముడిమ్యాల గ్రామంలో ఆదివారం కురుమ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని మహిళలు బోనాల ఊరేగింపుతో ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ స్వరూప, నాయకులు శ్రీనివాస్, రాములు, ప్రభాకర్, మాధవరెడ్డి, సాయినాథ్, శ్రీశైలం, కరుణాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.